

# పెళ్లి

## చల్లా శేషవేణి

**ఆ– ఏపాకుసై– ఆ– ఎన్నముద్దసై అరె రయిక లిత్తాసై– అయ్ కోకలిత్తాసై– పాట పాగుతోంది. పదీ పదిహేనేళ్ళ పిల్లలు ఆడా–మగా–ఆడుతూ, తుళ్ళుతూ గెంతుతూ బొమ్మల పెళ్ళి చేయిస్తూ పోట్లాడుకుంటున్నారు.**

ఆ పాట — ఆట — జీవితంలోను — ఆటల్లోను సర్వసాధారణం. వీర్లంకకు ఆ ఆటలో ఎప్పుడూ గెలుపే. పెళ్ళికొడుకు తల్లిగానే ఎప్పుడూ వేసేది — ఆడేది. పోట్లాడి మరీ ఎక్కువగా పప్పు బెల్లం సంపాయించేది.

ఇప్పుదో—ఇపుడూనూ.
ఆడాలనే వుంది—కాని—
వయసు—ఓసారి వొంటిని
చూసుకొని నవ్వుకుంది—
ఏడ్చింది—
తడుముకుంటే

దెబ్బలు—తొడలమీద, రొమ్ముల మీద, కాలిమీద వాతలు—బొబ్బలు.

ఎంకటేసరావు గుర్తుకొస్తే మరీ బాధ. కడుపులో దేవినట్టయింది.

సమికీ లంగా కట్టుకొని—అలవాటు లేని వయిట—తల్లో నాగరం, చుట్టూ బంతిపూలు ఎట్టుకొని— సీరావణ్ణం పలారం సేసి 'మోపిదేయి' సంబరాని కెళ్ళింది— గీరగా నేత్తాలకేసి సూసుకుంటూ. బాబు కళ్ళలో మెరుపు— వొది నమ్మ కళ్ళలో కుళ్ళు చూడ లేనితనం.

అపుడే తెల్చింది-
తను తిన్నది ఏపాకే అని.

"అయిసు పూటు తింటావేటే" అడన్నాడు.

"ఊఁ" అంది సంబరంగా.

ఆరు కొంటే "ఓలమ్మో తింటాకే" సిల్కాలోలా నవ్వేడు :

సప్పరిస్తావుంటే రయికిలో సల్లగా-

"ఓ లమ్మో!"

ఆరుకాదు అలా సానాసార్లు కొని నెత్తి మీద—రయికలో సానాచుట్లు—అసలే సలి కాలం రయిక తడిసి—అలవాటు లేని పయిట జారిపోయి సలి- బాధ - సిగ్గు - బయ్యం. రోషం - ఉడుకుమోత్తనం - కళ్ళలో నీరు నొక్కిపట్టి — సేయ్యట్టుకొని లాగి కొరికితే-దెబ్బలు-బస్సులో కాలిని నొక్కి-తొక్కి తొడలు గిచ్చి తిడ్తూ-సలి-నిప్పులు అగ్గి వొంట్లో - మనసులో ఏడి-నీళ్ళలా-కళ్ళలో పొంగి-మళ్ళా కొరికితే —

"ఎదవా! ఎదఁవాని! యియ్యాళ కాపోతే రేపయినా కాపరానికి రావా. అపుడే నీ పని" తిడ్తూ - కొడ్తూ - ఎలాగయితేనేం 'నాలి' తీసొకొచ్చాడు.

వొతిన్ని వోటేసుకుని ఏడ్చింది. అపుడు-వరింగా అప్పుడే అర్ధమయింది వొదిన పద్దాక ఎందు కేడ్చేదో—అన్న తాగి తంతే-ఇదేటి?

ఈడు — ఇలా — వూరికినే

"ఛ ఈఁడిమాటె త్తె కూడదు."

"అట్టా అనుకోమాకో ఎర్రిమొగఁవా" అంది కాలం.

రెండ్రోలయిందో లేదో-పచ్చి తాటాకులు- చిమ్మిలి-అట్లు- అరిసెలు- ఆసికాలు కొత్త గుడ్డలు. ఈ సంబరంలో కరిగి పోయింది ఆడమనసు- ఐసు ముక్క.

కూలిలేకపోయినా. కార్తీక మాసంలో అప్పుసేసి కమ్మలు తాకట్టెట్టి- వాయినాలు దీర్పించి- ఘనంగానే కాపరాని కంపింది వొదినమ్మ.

మేనరికఁవే అయినా— ఉన్నూళ్ళోనే అయినా పుట్టింటి వూసే లేదు.

ఈ అన్నెల్లు బట్టి రోజూ పద్దాక పోరు-దెబ్బలు—తిట్లు.

నాన్న—వొదిన—తాగినప్పుడు మాత్రమే

పెళ్ళాన్ని కొట్టే అన్న కూడా ఎంకటేసరావుని బతిమాలేసు. ఓ రోజు మోజే—

మళ్ళా— ఎప్పటిలాగానే బర్వాయించి, బర్వాయించి, ఇంక ఆగలేక సెప్పాపెయ్యాకుండ రేత్తిరికి రేత్తిరి పుట్టిల్లు సేరింది.

అదిగో అప్పణ్నుండే- తగూ-తీర్పులు-తప్పులు.

నాల్రోజులుగా నీళ్ళు-తిండిలేదు-

దొంగసాటుగా సేరిన గెంజినీళ్ళు తప్ప బోల్డు డబ్బులు "తప్పు" కట్టేత్తే వాణ్ణి వొండుకోవచ్చు. మరి డబ్బులో—

'తప్పం'టే తెలీని పయసు ఈ వొయిసు వల్లనే తగూలు — తప్పులు దీని వొల్ల ఇంత గొడవవుతుందని తెలీసు.

"దేవుండా! మళ్లా వాగొచ్చి ఈళ్ళంత సావాల ఇంకెప్పుడూ నాకు దెబ్బలు తగల్నీమాకు - ఈ వొయసొద్దు — పెద్దదాన్ని కానీమాకు. అమ్మ ఇసినాదపల్లి నాంచారమ్మా మా బాబుకి డబ్బులియ్యి తల్లీ" గాల్లోకి చేతులు చాపి లెంపలేసుకుంటూ మళ్ళీ మళ్ళీ కోరికుని దణ్ణపెట్టుకుని మొక్కుకుంది

దెబ్బలు-ఆకలి- ఆలోచన్లు 'ఎలి' ఎందుకేత్తారు? అసలకి ఎలంటే ఏటి? తనింత పిల్లగా ఉన్నపుడు అదేదో వూళ్ళో "ఎలేత్తె' నీళ్ళు లేక సిన్నపిల్లాడు పోయాడంట. అట్టాగే తన అన్న పిల్లలూ-"వోరి దేవుండా బుర్ర తిప్పమాకు- మంచినే కోర్నీయే లంకమ్మ తల్లీ ఈ వొంటి నెందుకిచ్చావే?

ఇది నేపోతే- పెళ్ళి- కాపరం— దెబ్బలు తగూలు— తప్పులు- ఈ ఎలి ఏయీ లేవు— ఎదవాళ్ళొళ్ళని( ఎదవాళ్ళు" తలుపు సప్పుడయింది.

"ఏటే! ఓతీర్లంకా! ఏడుత్తున్నావా? ఆకలేటే-లే నెగు కమిటీ ఆలు కాడకి రా!

# సాహితీ క్విజ్

# సమాధానాలు

1. శ్రీశ్రీ
2. చలం
3. వీరాజీ
4. శరత్
5. నల్లి
6. బుచ్చిబాబు
7. గొర్రెపాటి వెంకట సుబ్బయ్య
8. పురాణం సుబ్రహ్మణ్యశర్మ
9. కోడూరి కౌసల్యాదేవి

ఇయ్యాళ అట్టో ముక్కో- తేల్చాల-పెతీ ఎదురింపుకి "తప్పంట" వద్దాక 'తప్పు' డబ్బులా మరోటా ఎదవ పెద్దలాని తప్పెలా వుండాల అప్పుమీద అప్పు ఎట్టా తీర్చాల? ఎటే! ఇంత వొగుతున్నా ఇన వద్దంలా నెగమంటే నడూ"-

వొదిన మాటలకి మరింత ఏడుపొచ్చింది.

"కమిటి ఆలుదాకా నడాలా? కాళ్ళు కదల్తాయా?"

ఊళ్ళో మధ్యసుంది 'కమ్యూనిటీ షెల్టర్' దాన్ని వాళ్ళంతా కమిటీ ఆలంటారు. ఉప్పెన తర్వాతా సముద్రతీరానున్న ప్రతి వూళ్ళో అలా 'షెల్టర్లు' కట్టారు. అదే వూపమ్మడి గొగ్గ సావిడి. పిల్లల మఖుగుదొడ్డి—పేకాటకి - తీర్పులకి - మీటింగులకి ఒకటేవిటి ఊళ్ళోకి ప్రతిశుభ అశుభ కార్యాలకి ఊరి పెద్దలు, ఊరి జనాలు వాళ్ళ ఇష్టం వచ్చినట్టుపయోగించుకుంటున్నారు.

మెల్లిగా నడుచుకుంటూ - ఏడుపు బిగపట్టి - వదిన్ని ఆసరాగా తీసుకొని ఓ పదడుగులు వేసిందో లేదో—ఏవయిందో తెలీదు— మాటలేదు — కళ్ళ నీరు తప్ప — వాచిన కాళ్ళు కదల్లలేదు.

"నిండా 15 ఏళ్ళు లేవు. తల్లి లేని బిడ్డ" ఎవరిదో సానుభూతి. ఆడకూతుళ్ళు జాలి పడ్డారు.

"నీళ్ళు చల్లండే ముఖాన్ని" ఓ ఆడ గొంతు.

"ఎలేసినాళ్ళేపు ఎడితే మీకూ 'తప్పు' దద్దీ" ఎంకటేసరావు తరపున పెద్దాయన అడ్డగింపు.


"ఎద(వా ఇప్పుడు కాపోయినా- మళ్ళా జల్మసేరా? పల్లెకారులంటే కులకట్టుందని- తప్పుకి- అబద్దానికి అన్నెయానికి దడుత్తారనుకున్నా- ఎదవ కులకట్టాని డబ్బుకి సారా నీళ్ళకి బతికే బతుకు ఓ బతుకేనా" నాంచారమ్మ తిట్లు లెక్కలేనట్లు హేళనగా నవ్వాడు ఓ కులపెద్ద.

"నవ్వెట్టా వత్తుండాదయ్యా! నాల్రోలు బట్టి కూల్లోకి రానియ్యలేదు. ఆఖరికి కాల్వలో మాంవులో పడ్డ సేవల్ని పట్టుకోడానికీ ఒప్పుకోలేదు- గొడ్లకి నీళ్ళులేవు. అసలకి మావెందు కట్టాలండీ "తప్పు". మా పిల్ల దెబ్బలు తిన్నందుకా?

"ఆన్నెల్లబట్టి బాద పడిపడి మొన్న కిర్సనాలు పోసినంక గదా బయటికొత్త — కొట్టినోడికి లేని తప్పు— దీనికేటి బరాయించినందుకా—నేపోతే చెప్పొస్తే రానిచ్చేటోళ్ళా? ఈ మొగొణ్ణొదిలించుకొందికి తప్పు కట్టేసి ఇంకోడిని మనువాడ్డానికి డబ్బులా మరోటా?

"అయినోడివని తల్లిలేని బిడ్డని కట్టబెట్టినందేకేటయ్యా నోరులేని పిల్లమీ పెయ్యి సేసుకోటం? ఒరే ఓరి ముసలాడా! పెద్దమడిసి కాకుండా పెళ్ళి పెళ్ళోని పిల్లదాని మెడకురేసావుకదయ్యా? ఇపుడు తప్పుకట్టి ఈణ్ణి వొదిలించి ఇంకోడికిచ్చి సేయడానికి నీ కాడ డబ్బులున్నాయాంట? అయినా యియ్యాళ నీ కొడుకూ, నువ్వూ ఎందుకూ సేతకానోళ్ళలా కూకూటానికి సిగ్గునేదూ? అవున్లే ఏం మాటాడతావ్ నీ కొడుకు నన్నూ కొట్టేవోడుగా. అందుకే అలుసు, నోర్మూయించి మరీ తప్పు కట్టమంటన్నారు" నాంచారమ్మ నోటికి హద్దూ ఆపూ లేకండా అందర్నీ బెరిగేస్తోంది.

"ఏటే నాంచారూ, మగోళ్ళ మద్దె సిగ్గెనే కండా శి(వాడతున్నావ్" ఆడగొంతు మంద




1983 ఉగాది కథానికల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ!

లింపు విని—"ఎపుశే ఆది? మాటలినదానికి లేని సిగ్గు మాటాడానికి వొచ్చిందా? మగోడు కొత్తే దొంగతనంగా ఇంకో పోడితో పోటం. "తప్పు"ని వందో. రెండొందలో కట్టేసే పూర్ని కులాన్ని డబ్బుకి అంకెట్టి ఇందాకా లాక్కొచ్చారు. తోటాడదాని బాధ మీ కెందుకని నాకా పెత్తన్నావ్" ఈసారి ఆడాళ్ళని దుయ్యబట్టడం మొదలెట్టింది.

"దీనికింత నోరెక్కడిదని" మొగుడు మావగారూ ఆశ్చర్యపోయారు.

"ఇదిగో సివర్ని పెత్తన్నా వద్దాక ఇన్ని మాటలేటి? తప్పుకత్తే సరేసరి నేకపోతే రేపట్నుంచి రోడ్డు మీద అడుగెయ్యాని త్తే సూసొక్క" కుల పెద్దల్లోకి పెద్ద మనిషి వార్నింగ్.

"ఈయ్యాల్టినుంచి ఇదోటేటి- ఓరే ఓరి ఓరి పేతగానోళ్ళల్లారా వదండి" మొగొణ్ణి.

మాంగార్ని కసిరి. సీదరించుకొంటో విను రుగా ఇంటి ముఖం పట్టింది.

'ఏటో అనుకున్నా దీనికీ పొగురూ. నోరూ పుంది.'

మొదటిసారిగా జడిసాడు నాంచారు మొగోడు.

కమిటీ ఆల్లోని పిల్లలు అడ్డూనేవున్నారు.

పెళ్ళయింది- పిల్ల నిడిసిపెట్టేసాడు- మొగాడు-తీర్పులు తప్పులు-మారు మనవూ అయిపోయాయి.

"ఆటకాబట్టి" నవ్వుకుంది-తనూ ఏడాది క్రితం వరకూ ఇదే ఆట-ఇంతలో పెద్దదై-తనకూ మారుమనువుదాకా తీసొక్కచ్చింది ఎదవ వయసు—

"ఏటే ఈ లోకంలో పుండావా? నడూ ఇంటికి" చీకటి పడింది— తెల్లారుతుంది— మళ్ళా తగూ - తీర్పూ ఎటి—ఏళన.

భారంగా పదిన్నానుకొని అడుగేసింది.


"నిండా ఏడాది కాకుండానే కాపరం తగ లెడింది. ఏటో ఆడబతుకు"— సాసుభూతి.

గుచ్చుకొన్నట్టయింది నాంచారుకి. దీనికి దారేది? అంతం ఏది? దేవుడే దిక్కా? ఏవయినాసరే తెల్లారేసరికి తేలాలి మొండిగా ధైర్యం తెచ్చుకొంది. ఉన్న కొంచెం కిర్సనాయిలూ పోసి దీపం వెలిగించింది. వెలుగులో మొగుడి నీడ-

"అవును అచ్చం ఎంకటేసరావే కొంచెవేమో తేడా" ఎందుకో నాంచారు మొగుడు తలెత్తలేపోతున్నాడు.

"అవునే పోలికలేకేం మేనత్త మేనమావబిడ్డలు. ఈడు మైకంలో అయితే ఆడు ఎప్పుడూ ఎదవే" కోడలి ఆలోచన తెలిసినట్టన్నాడు ముసలాడు.

తలుపు చప్పుడయింది. ఎవరో 'చట్టి'తో గంజిచ్చారు దొంగతనంగానే— పిల్లలు — పెద్దలు సద్దుకు తాగేరు. ముసలాడికి




ఇప్పుడే అర్థం అవుతోంది ఆడమనసులు ఆడమడుసుల గొప్పతనం.

పొద్దు గడుస్తుంటే ఏం చేయడానికి పాలుపోవడం లేదు మగాళ్ళకి.

కడుపులో గంజి పడ్డాక పిల్లలు ఆట మొదలెట్టారు.

"ఏపాకుసై" పెద్ద పిల్ల అందుకుంటూంటే—

"నోర్మయ్యే ముండా ఎదవాటాని" ఒక్కటంటించింది.

"ఆళ్ళకేటితెలుస్తదే మన్నిబట్టే ఆట్టానూ బతుకే-ఆట" ముసలాడు మందలించాడు.

కొంచెం సేపు అటు ఇటూ తారట్లాడి సామాను కట్టడం ప్రారంభించింది.

"ఏంటే ఇది?"ఇప్పటికి గొంతు విప్పాడు నాంచారు మొగుడు.

"ఏం నేదు సీకటిరేత్తరేగా అందుకని"-

"అందుకని ఏటే? ఏటిది? పుట్టి పెరిగి నూరు" మధ్యలోనే అందుకున్నాడు ముసలతను.




# సమాచారమ్

## భోపాల్ ఆంధ్ర సాంస్కృతిక పరిషత్

1963లో ఏర్పడి '82 నాటికి స్వంత స్థలాన్ని సేకరించుకొన్న యీ సాంస్కృతిక సంస్థ స్వంత భవనాన్ని నిర్మాణం కోసం విరాళాలు కోరుతున్నది. శ్రీ జి. రామమూర్తి, కార్యదర్శి, ఇ. డబ్ల్యు. ఎస్ 412, జవహర్‌చౌక్, టి. టి. నగర్, భోపాల్ పేరిటగాని, ఎకౌంట్ నెం. 2296, ఆంధ్రా బ్యాంక్, భోపాల్ కుగాని చెక్కులు, డ్రాఫ్టులు పంపవచ్చు.

## బోయి భీమన్న సాహితీ షష్టిపూర్తి

జూన్ 15 న హైదరాబాదులోని ఆంధ్ర సారస్వత పరిషత్‌లో యీ సభ జరిగింది. 'భీమన్న సాహితీ షష్టిపూర్తి సంచిక'ను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి బి. పి. జీవన్ రెడ్డి ఆవిష్కరించి శ్రీ దేవులపల్లి రామానుజరావుకు సమర్పించారు.

## చెరబండరాజు ప్రథమ వర్ధంతి

ప్రజాకవి చెరబండరాజు ప్రథమ వర్ధంతి సభ విశాఖ సాహితీ మిత్రుల ఆధ్వర్యంలో జూలై 2న విశాఖపట్నం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగింది. శ్రీ ఉప్పల అప్పలరాజు సభను ప్రారంభించారు. శ్రీమతి టి. కృష్ణాబాయి (విరసం), డాక్టర్ చందు సుబ్బారావు (అరసం), శ్రీయుతులు టి. శ్రీరామమూర్తి, నటరాజ్, ఎ.వి.ఆర్. మూర్తి, అనంత్ ప్రసంగించారు.

## నెఫ్జా సంగీత నాట్య పోటీలు

నెల్లూరులో నెఫ్జా ఆధ్వర్యంలో జూలై 9, 10 తేదీలలో జరిగిన అఖిల భారతస్థాయి సంగీత, నృత్య పోటీలలో కూచిపూడి నాట్య విభాగంలో ప్రథమ బహుమతిగా తుర్లపాటి కృష్ణకుమారి షీల్డును కుమారి. నాగమణి (విజయవాడ) గెలుచుకున్నారు. ఇంకా వివిధ విభాగాలలో గెలుపొందినవారికి సినీనటి సులక్షణ బహుమతులు అందజేశారు. శ్రీ చంద్రశేఖరయ్య అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో శ్రీ తుర్లపాటి కుటుంబరావు (జ్యోతిచిత్ర సంపాదకులు) ఉపన్యసించారు. పదవ తేదీ సభకు శ్రీ బాలచెన్నయ్య అధ్యక్షులు. ఇంకా నృత్య దర్శకులు ఎస్. ఆర్. రాజు, నటి అంజలి, సంగీత దర్శకులు కృష్ణచక్ర ప్రభృతులు పాల్గొన్న ఈ సభలు నెఫ్జా సుందరరామిరెడ్డి వందన సమర్పణతో ముగిశాయి.

---

"అయితే ఏటి? ఏది రాసుంటే అది. ఇక్కడైనా ఎక్కడైనా రెక్కల మీదే నా బతుకు" ధైర్యంగానే జవాబిచ్చింది.

"మరి అప్పులూ అయ్యా" నసిగాడు మావగారు.

"ఉత్తి సత్తెకాలపోడివి -సీలో నాయం సావలేదు-నాయం లేనిసోటుకాద మనకేటి నాయం -అన్నాయం- అయినా ముగ్గురం ఉన్నాం సువ్వుగాక. డబ్బు పంపాయిస్తే రెండేళ్ళలో ఈ వూరొచ్చి అయ్య సూద్దాం. కాలం, డబ్బూ అన్నిటిని కప్పేత్తాయి.ఇప్పటికి పారిపోడం తప్పదు"-

అర్ధరాత్రి దాటాక వూరు మంచి నిద్దట్లో వున్నపుడు చూసి చీకట్లో దారిచూసుకుంటూ బండి కట్టారు-

బండిమీద సామానూ, పిల్లలూ, వీర్లంకా, దారి చూపిస్తూ పెద్దాళ్ళు.

వూర్ని విడవాలంటే ముసలి మనసు పీకుతూనే వుంది.

"ఏయ్ తిన్నగ నడూ" కేక విని వెనక్కి చూస్తున్న నాంచారు మొగుడూ, మావగారు సర్దుకున్నారు. వాళ్ళని అదిలించిందేకాని తనూ వెనక్కి చూడ్డం మానలేదు నాంచారు మనసు. దూరంగా గుండ్రంగా కట్టించిచ్చిన చిన్న సిమెంటు ఇళ్ళు. వాటిపక్కన తాటాకు, రెల్లుగడితో నేసిన వంటపాకలు. అమావాస చీకట్లో తన ఇల్లు కనిపిస్తూనే వుంది. బంకమన్ను తెచ్చి, అడుసు తొక్కి తన చేత్తో కట్టింది.

మొగోళ్ళు తుంగ నరికి నేసారు. అందమైన విసనకర్ర అలుకు. పిండి రుబ్బి పట్నపోళ్ళ దగర నేర్చుకున్న ముగ్గులెట్టి నిండా వారం రోజులు కాలేదు—తనది అను కున్నది — ఏది? వెనక్కెడుతున్న మనసుని మళ్ళించుకుందికి ప్రయత్నించింది నాంచారు.

వీర్లంకకు ఇవేవీ పట్టడం లేదు — వూరి కెడుతున్న సర్దాలో వుంది.

"ముందుకెళ్ళే వోళ్ళు రాళ్ళు, ముళ్ళు లేకండా సూసుకోవాల. ఎనక్కి మరీ ఎక్కువగా సూడకూడదు.బతుకూ అంతే" పైకే నచ్చ చెప్పుకుంటున్న నాంచార్ని చూసి నవ్వారు మగాళ్ళు.

"బర్రెంకెల—తలగడదీయి తెల్లారకుండా దాటనియ్యి తల్లీ లంకమ్మా"దణ్ణమెట్టుకుంది.

"ఇంతకీ ఏ వూరు పోవాలె" మగడి ప్రశ్న.

"ఒకే కులవోళ్ళు లేనూరు" వీర్లంక జవాబు విని తనింక చెప్పదల్చుకోలేదు నాంచారు.

అవును నాలుగు కులాలు వున్న వూరే మంచిది.

చీకటిని చీల్చుకుంటూ బండి సాగి పోతోంది "ముందుకెళ్ళే వోళ్ళకి ఓ వూరేటి ఓ కులమేటి" మునలతను నవ్వుకున్నాడు.

తనూ మారాలి.

తప్పదు.

బండి సాగాలి.

అందుకే

ముందుకి దారిచూపాలి.

గబగబ నడవటం మొదలెట్టాడు. ●

---

# హైదరాబాద్‌లో ఒక్క సాయంత్రం

రోడ్లపై పురుగుల్లా
అవసరాల కీలతో పరుగు పెట్టడమే
జీవితానికి పర్యాయపదమైతే,
బొంబాయి — కలకత్తా దాకా ఎందుకు?—
మన రాజధాని వీధుల్లోనే
ఇరుకైన రోడ్లపై నిత్యం
కరిగిన తారులో నల్లని రక్తమై
వేగానికి ఆవిరై పోతున్న జీవితం!

బతుకుకంటే భారమైన
కడియాల చప్పుడును మోస్తూ
ఇనుప బిందెలతో లంబాడీ కాళ్ళు,
యవ్వనపు మత్తులో మైకం కమ్మి
సులువైన డబ్బులోని వొంటి బిగితో
అలవోకగా అవయవాలను
పారేసుకుంటున్న నడక.
ఆగినట్టే ఆగి ఒక్క జర్కుతో
ముసలితనాన్ని పక్కనే కూలేసి
దూసుకపోతున్న సిటీ బస్సు!

డబ్బులోని మత్తు
బలిసిన శరీరంలోని జంతువు
పేరుకోసం గావుకేకలు పెడుతున్న నటన
సంక్షోభంలో అడపాదడపా
నోరు మెదుపుతున్న కవులు.
కనీసంకంటికునుకున్నైనాకరుణించనిదోమలు
దోపిడి దొంగల భయంతో
మనశ్శాంతినికోల్పోయిన నగర పొలిమేరలు
పాతకొత్త పేదరికపు అలల మధ్య
మిన్నునుముట్టే యత్నంలో మేడల
దీపాలు
తెలుగుతనపు ఎరుపు కీలలపై
రెపరెపలాడుతున్న కాషాయ కెరటపు
భ్రమలు

—నిఖిలేశ్వర్